RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 06 పేజీలు: 04 శనివారం 21 జూన్ 2025

## బోనాలు వాయిదా..



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ప్రకటన చేశారు. ఈనెల 22వ తేదీన జరగాల్సిన వరంగల్ భద్రకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## కార్పొరేట్ సంస్థలు తెలంగాణకు తరలిరావాలి




మన సాక్షి గొంతుక డెస్క్ కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను ఖర్చు పెట్టడానికి తెలంగాణ రాష్ట్రం సరైన వేదిక అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధులను తెలంగాణలో ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు

## బనకచర్లపై చర్చకు సిద్ధం

మన సాక్షి గొంతుక డెస్క్ బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.ఎవరితోనూ తాము వివాదం కోరుకోవడం లేదని.. ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాజిల్లాలో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్‌ఓసీకి తాను అడిగినందుకు మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుపడుతున్నారని.. ఆయన వాదనలో పస లేదని చెప్పారు. 2023లో కేంద్రానికి హరీష్‌రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. తెలంగాణలో తమ ప్రాజెక్ట్‌లు పూర్తయి, పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకున్న తర్వాతే ఆంధ్రప్రదేశ్ వారి ప్రాజెక్ట్‌ల గురించి ఆలోచించాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.




## హెచ్ఐవీ వైరస్ కు ఇంజెక్షన్




మన సాక్షి గొంతుక డెస్క్ ప్రపంచవ్యాప్తంగా మానవాళిని వేధిస్తున్న హెచ్ఐవీ వైరస్‌ను నివారించడంలో మరో ముఖ్యమైన ముందడుగు పడింది. అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తాజాగా యెజ్టుగో (సన్లెంకా – లెనాకాపవిర్) అనే కొత్త ఔషధాన్ని ఆమోదించింది.ఔషధాన్ని లైంగిక సంబంధం ద్వారా హెచ్ఐవీ సంక్రమించే ప్రమాదం ఉన్న 35 కిలోల బరువుతో ఉన్న పెద్దలు, యువతకు వాడేందుకు అనుమతి లభించింది. ఇది గత రెండు దశాబ్దాలుగా పరిశోధనలో ఉన్న మెడికేషన్ కావడం విశేషం.




## బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు

మన సాక్షి గొంతుక డెస్క్ బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్ న్యూస్.. దేశీయ ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ క్వాంటమ్ 5 జిసర్వీసును హైదరాబాద్‌లో (బిఎస్ఎన్ఎల్ క్యూ 5జి ప్లాన్) అధికారికంగా ప్రారంభించింది.టెలికం రంగంలో ప్రైవేట్ టెలికం దిగ్గజాలైన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాకు పోటీగా బిఎస్ఎన్ఎల్ 5జి ఇంటర్నెట్ సర్వీసును ప్రవేశపెట్టింది. దాంతో 5జీ మార్కెట్లో మరింత పోటీని పెంచనుంది. బిఎస్ఎన్ఎల్ 5జి సర్వీసు కోసం పూర్తిగా స్వదేశీ డివైజ్‌లనే వినియోగిస్తోంది

## ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలి

మన సాక్షి గొంతుక డెస్క్ ముంపునకు గురవుతున్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కోరారు.రాష్ట్ర విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇచ్చిందని కవిత గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం 2014లో తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆర్డినెన్స్ తీసుకొచ్చి తెలంగాణకు చెందిన 7 మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారని దుయ్యబట్టారు. 460 మెగావాట్ల లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్టును ఏపీకే అప్పగించినట్లు గుర్తు చేశారు. ముంపు గ్రామాలకు సంబంధించి ఈ నెల 25న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహిస్తున్నారని.. ఈ సమావేశంలో ఇందుకు సంబంధించి ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.





## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

మన సాక్షి గొంతుక డెస్క్ రాజధాని హైదరాబాద్‌లో అంతర్జాతీయ విమాన సేవలకు కేంద్రంగా ఉన్న శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం భారీ విస్తరణకు సిద్ధమవుతోంది.ప్రయాణికుల రద్దీ, విమాన రాకపోకలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో.. జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈ విమానాశ్రయాన్ని సుమారు రూ.14,000 కోట్లతో విస్తరించాలని యోచిస్తోంది. రానున్న కాలంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ కనెక్టివిటీకి ఒక కీలక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ బృహత్తర ప్రాజెక్ట్ ను చేపడుతున్నారు.

## ఏడు ఎకరాల దాకా రైతు భరోసా

### రైతు భరోసా 905.89 కోట్లు విడుదల



మన సాక్షి గొంతుక డెస్క్ 9 రోజుల్లో వానాకాలం రైతుభరోసా సహాయానికి పూర్తి నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా 5 వ రోజు 7 ఎకరాల వరకు రైతుభరోసా నిధులను విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.క్రమంలో శు క్రవారం మరో 905.89 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసినట్లు చెప్పుకొచ్చారు. దీని ద్వారా 2.64 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. కేవలం 5 రోజుల లోనే 7310.59 కోట్లు విడుదల చేసామని...ఇప్పటివరకు 65.12 లక్షల మంది రైతులు రైతు భరోసా సహాయాన్ని అందుకున్నారని తెలిపారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన రైతులకు కూడా రైతుభరోసా సహాయని అందచేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.



# వికాసిత్ భారత్ సంకల్ప సభ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప సభ లో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా గడపగడప ప్రచార కార్యక్రమం చేసి ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ప్రసంగించడం జరిగింది



# ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం...

ఖిల్లా ఘనపూర్ మండల్ (మన సాక్షి గొంతు క :జూన్ 20 పెబ్బేరు మండల మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరై లి వీరపోగు సునీత మరియు కొందరు లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గుపోసి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. పేదింటి వారికీ తూడి మేఘా రెడ్డి కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి లబ్ది దారులు ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం. లో వార్డ్ ఆఫీసర్ ఉమా పతి, ప్రశాంత్, జిల్లా, %ూాఽ% సెల్ అధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్ జిల్లా యువ జన నాయకుడు గంధం రంజిత్ కుమార్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రాములు ఉపాధ్యక్షుడు గంధం సునీల్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సత్య నారాయణ 2 వ వార్డు అధ్యక్షుడు గాడి ముడి గణేష్, యువ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం...



ఖిల్లా ఘనపూర్ మండల్ మన సాక్షి గొంతుక : జూన్ 20వనపర్తి జిల్లా కేంద్రంలోశ్రీనివాసపురం 8 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మల్ల రాములు మాతృమూర్తి మరణించిన బాలకృష్ణమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో శ్రీనివాసపురం 8వ వార్డుకు చెందిన ఉమ్మల్ల రాములు గారి మాతృమూర్తి బాలకృష్ణమ్మ గారు ఈరోజు మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ వనపర్తి %మీాూ% తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాజీ జెడ్పిటిసి ఏర్పుల వెంకటయ్య యాదవ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ ఎంపీపీ పద్మమ్మ ,ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి మాజీ కౌన్సిలర్స్ రవి యాదవ్, భాష నాయక్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ రాములు యాదవ్ చీర్ల అంజి ,చీర్ల రాములు రఘు యాదవ్ పోలికల బాలస్వామి ,గుజ్జుల నరసింహ, రేగు శాంతయ్య, ఏర్పుల నరేందర్ ,గోపాల్ సురేష్ ,వినయ్ ,డీలర్ లక్ష్మయ్య, అందరూ కలిసి మరణించిన బాలకృష్ణమ్మ గారి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూకాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది

# చిన్నారిని ఆశీర్వదించిన ...మాజీ మంత్రి

ఖిల్లా ఘనపూర్ మండల్ మనసాక్షి గొంతుక ):జూన్ 20 ఖిల్లా ఘనపూర్ మండలం, మానాజి పెట్ గ్రామానికి చెందిన రాములు %ఎ% మన్వి గార్ల కుమారుడు చిరంజీవి నిషాంత్ తొలి పుట్టినరోజు వేడుక ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ శు భవేళలో ముఖ్య అతిథిగా హాజరైన లిమాజీ వ్యవసాయ శాఖ మంత్రి, శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిశాంత్ ను ఆశీర్వదిస్తూ, తల్లిదండ్రులను అభినందించారు. ఆరోగ్యంగా,ఆనందంగా, జ్ఞానవంతుడిగా ఎదగాలని ఆయన హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ఈ వేడుకలో పాటు గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్, రాళ్ల కృష్ణయ్య ,లక్ష్మారెడ్డి, కృష్ణా నాయక్ ,సామ్య నాయక్ ,బాలిశ్వర్ రెడ్డి, పురేందర్ రెడ్డి ,నాగయ్య, చుక్కన్న ,రాజ్ కుమార్, శివకుమార్, సురేందర్, బాల ఆంజనేయులు, మన్యం గౌడ్, శ్రీను, రమేష్ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డిరైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్ గ్రామంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారుకాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారుబిఅలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారుసబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారుబికాంగ్రెస్ పార్టీ ఈ విధంగా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయి నీ మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే





నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారుబిఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు అనమేని రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి అన్నం శ్రీధర్ రెడ్డి మామిళ్ల ఆంజనేయులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటి కె.సి.ఆర్ గారికి అండగా నిలుద్దాం....

ఘనపూర్ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



ఖిల్లా ఘనపూర్ మండల్ మనసాక్షి గొంతు క జూన్ 2 బి.ఆర్.ఎస్ ఘనపూర్ మండల ముఖ్య నాయకుల సమావేశం పార్టీ అధ్యక్షులు రాళ్ళ.కృష్ణయ్య స్వగృహంలో జరిగింది ఇట్టి సమావేశంలో ముఖ్య అతిథిగా గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి అని మండల నాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని 19నెలల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రజలకు చేరువకావాలని పిలుపునిచ్చార ప్రజల మన్ననలను పొందిన నాయకులను గుర్తించి వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. పార్టీ పట్ల నిబద్ధత,నాయకుని పట్ల విశ్వాసం ఉన్న నాయకులకు పార్టీ అవకాశం ఇస్తుందని అన్నారు పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు సహకరించే నమ్మకద్రోహుల పట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలు స్థిర నిర్ణయానికి వచ్చినారని కె.సి.ఆర్ హయాములో జరిగిన సంక్షేమం నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎట్లా నిర్వీర్యం అయినాయో స్పష్టమైన అవగాహనతో ఉన్నారని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ వారికి అండగా నిలవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి,మాజీ %గ్రా.ఎ.జ% సామ్యా నాయక్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, ఎస్.టి సెల్ జిల్లా నాయకులు జాత్య నాయక్,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామాల అధ్యక్షులు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం:

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

(మన సాక్షి గొంతుక)జూన్ 20 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి 125 – గాజుల రామారం డివిజన్ "ఒక్షిత హిల్ వ్యూ" కాలనీ నందు 60.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, శివారు ప్రాంతాలలో రోజురోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు సి.నాగరాజు, అడ్వైజర్ ఎం. సురేంద్ర, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, శివా నాయక్, జునైద్, ప్రసాద్, గౌస్, వాహీద్,మహిళా అధ్యక్షురాలు సంధ్యా తదితరులు పాల్గొన్నారు.





RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 21 జూన్ 2025

# మౌలిక వసతుల కల్పనలో కైసర్ నగర్ పై ప్రత్యేక దృష్టి సారించాం:

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





(మన సాక్షి గొంతుక)జూన్ 20 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి 125 – గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో నెలకొని ఉన్న సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ పనుల సమస్యను ఎమ్మెల్యే తెలియజేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, ఇదే కైసర్ నగర్ ప్రాంతంలో ప్రతీ గల్లీలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ సదుపాయం కల్పించడంతో పాటు కైసర్ నగర్ ప్రధాన రహదారిని అభివృద్ధి పరిచామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మల్లారెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం మాధవి, ఈఈ కిష్టప్ప, వివిధ విభాగాల అధికారులు, మరియు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, అజయ్ గుప్తా, మక్సూద్, సాయి బాబా, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, నవీన్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, నయీం, శ్రీనివాస్ యాదవ్, కిషోర్, వాహీద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా, మామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలను సమస్యలపై స్పందించిన కేటీఆర్ సేన

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 20 హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చెక్కలోని గూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమస్యలను పరిశీలించి వాటర్ మరియు టాయిలెట్స్ బాత్ రూమ్ సమస్యలు ఉండటం తో వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం పూర్తి చేయాలనీ రాబోయే రోజుల్లో విద్య కోసం విద్యార్థుల కోసం ఏ సమస్య ఉన్న పరిష్కారం పూర్తి బాధ్యత నేను తీసుకుంటానని జి విజయకుమార్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మూడు సార్లు గెలిచాడు, ముప్పై చెరువు, కుంటలని కబ్జా చేశాడు

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి.




(మనసాక్షి గొంతుక) జూన్ 20 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి సూరారం లోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు కాలనీ లోపర్యటించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత రెడ్డి పర్యటించి పలు సమస్యలను తెలుసుకొని మీడియాతో మాట్లాడుతూ స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడింది అని ఆవేదన వ్యక్తం చేశారుసర్వే నెంబర్.21లో ఉన్న కొత్త కుంట చెరువు ను కొందరు బి ఆర్ ఎస్ నాయకులు మట్టి పోసి,పూడ్చి చెరువులను కబ్జాలు చేస్తున్నారని రూములు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోనీ పలు చెరువు లను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి,ఆక్రమలకు పాల్పడ్డారని, వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని,ఆక్రమణకు గురైన చెరువులను పునర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి మరియు , శ్రీరామ్ నగర్ కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా గోపాల్

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 20, (మనసాక్షి గొంతుక) :తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నారబోయిన గోపాల్ ముదిరాజ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ ద్వితీయ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గోపాల్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ సమస్యల సాధనకు కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఫెడరేషన్ ను బలోపేతం చేస్తానని తెలిపారు. నాయెక్క బాధ్యతకు సహకరించిన రాష్ట్రఅధ్యక్షుడు మామిడి సోమయ్య, జాతీయ కార్యదర్శి పులిపల్పుల ఆనందం, జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, చింతకింది కృష్ణమూర్తి, వల్లాల జగన్ గౌడ్, జిల్లా, నియోజకవర్గ, మండల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆసరాగా సంగీత మహేందర్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్మన సాక్షి గొంతుక జూన్ 20 హైదరాబాద్ మండల కేంద్రంలో గల నీరుకుళ్ళ గ్రామంలో గత నాలుగు రోజులకు ముందు అనారోగ్యంతో అకాల మరణం చెందిన ఆర్షం కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ నేను ముందే ఉంటానని సంగీత మహేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ డైరెక్టర్ సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్ యూత్ నాయకులు ఉడుత మాధవ్ గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ న్యాత గాని ప్రదీప్ కాంగ్రెస్ నాయకులు ఆర్షం పరమయ్య ఆర్షం సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల పక్షాన ప్రశ్నిస్తే బిజెపి నాయకుల అంతు చూస్తారా..

**బిజెపి జిల్లా నాయకులు గోలి రాజు నోముల శంకర్ గౌడ్..**

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్మన సాక్షి గొంతుక జూన్ 20 హైదరాబాద్ అబ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్లు వేయాలని శంకుస్థాపన చేసి ఐదు నెలలు గడుస్తున్న పట్టించుకోవడంలేదని నిరసన వ్యక్తం చేస్తే అబ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పై బిజెపి నాయకులపై విమర్శించడం జరిగింది. దానికి ప్రతిగా బిజెపి జిల్లా నాయకులు గోలి రాజు నోముల శంకర్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలలో ప్రశ్నించే గొంతులను విమర్శించే పద్ధతి సరైనది కాదని స్థానికంగా అందరము కలిసికట్టుగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేయాలి తప్ప చౌకబారు విమర్శలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తుచేస్తున్నాం ఈ ప్రాంతం లో బీజేపీ తప్ప టిడిపి టిఆర్ఎస్ కాంగ్రెస్ అన్ని పార్టీలు ప్రాతినిధ్యం వహించడం జరిగింది ఈ ప్రాంతంలో ఉన్న నాయకులు గత ప్రభుత్వాలలో కూడా పనిచేసిన వారు ఉన్నారు కానీ అది మరచి మతిస్థిమితం కోల్పోయి గత ప్రభుత్వాల నిర్లక్ష్యం అని మాట్లాడడం జరిగింది ఇది ప్రజలు గుర్తిస్తున్నారు కానీ గతాన్ని గురించి మాట్లాడకుండా ప్రస్తుత అబ్రాబాద్ మండలాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి మన ముఖ్యమంత్రి గారు మాచారం సభలో నల్లమల్ల డిక్లరేషన్ లో మాట్లాడినట్లుగా ప్రపంచంలోనే అబ్రాబాద్ మండలానికి అభివృద్ధిలో గుర్తింపు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని దానికి భారతీయ జనతా పార్టీ అనుకూలంగా ఉంటుందని ఈ ప్రాంత సమస్యలపై ప్రశ్నిస్తే పక్క పార్టీతో కుమ్మక్కై మాట్లాడుతున్నారని చౌకబారు రాజకీయాలు చేస్తున్న నాయకులారా బిజెపి ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజల పక్షాన ప్రజల గొంతుకై ఉద్యమాలు చేస్తుందని కావాలంటే బిజెపి నాయకుల గత సోషల్ మీడియా లోకి వెళ్లి గత ప్రభుత్వాలను కూడా ప్రశ్నించిన విధానాన్ని చూసి మాట్లాడితే ప్రజల పక్షాన పోరాడిన ఏకైక పార్టీ బిజెపి అని గుర్తించుకోవాలని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి అబ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ బిజెపి జిల్లా నాయకులు నోముల చంద్రయ్య గౌడ్ గాదే అశోక్ కుమార్ పగిడి పాల అనిల్ గోలి శివ మాధగోని సతీష్ కుమార్ జంపుల క్రాంతి నోముల లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## టీజేయూ నూతన మండల కార్యాలయం ప్రారంభం





జూన్ 20 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల కార్యాలయాన్ని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ సందర్భంగా షానూర్ బాబా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ కి అండగా ఉంటామని అన్నారు,వర్కింగ్ జర్నలిస్టుల అందరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని,వర్కింగ్ జర్నలిస్టులకి వయసుతో సంబంధం లేకుండా నెలకి10/– వేల రూపాయలు ఫించన్ సౌకర్యం కల్పించాలని,హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమంలో టీజేయూ రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,టీజేయూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టీజేయూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్,టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్,టీజేయూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్,టీజేయూ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్,జిల్లా నాయకులు నజీర్ ఖాన్,పగడాల అంబాదాస్,పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు,

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భర్త హత్య కేసులో భార్యతో మరో ఇద్దరికి జీవిత ఖైదీ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక భర్త హత్య కేసులో భార్యతో పాటు మరో ఇద్దరు నిందుతులకు జీవిత ఖైదు,ఒక్కొక్కరికి 2000/- జరిమానా.జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు, శిక్షలతోనే సమాజంలో మార్పు.నిందుతులకు శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.లి భర్త హత్యకు కారణమైన భార్య తో పాటుగా మరో ఇద్దరు నిందుతులకు జీవిత ఖైదు,ఒక్కక్కరికి 2000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీరజ గారు శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.వివరాల మేరకు...ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాకు చెందిన దరంసోత్ శంకర్ నాయక్ %ం/శీ%రామ్ నాయక్ 55 %ఎ% అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు మొదటి భార్య దరంసోత్ సరోజకు పిల్లలు పుట్టడం లేదని రాజవ్వ అనే మరో మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు జన్మించారు అప్పటినుండి మొదటి భార్య అయిన దరంసోత్ సరోజ వారిపై పగ పెంచుకొని గొడవలు పడుతూ ఉండేది, వారికున్న ఆస్తి అంతా రెండవ భార్య మరియు వారి సంతానానికి రాసిస్తాడు అనే భయంతో తన భర్త అయినటువంటి శంకర్ నాయక్ ను తేదీ 28.11.2020 రోజున మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పథకం ప్రకారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సరోజ, ఆమె తమ్ముడైన బానోతు శ్రీనివాస్, చెల్లెలు తేజావత్ లక్ష్మి లను పిలిపించుకొని భర్త శంకర్ నాయక్ కి మందు బాగా తాగించి రోకలిబండతో కొట్టి ముగ్గురు కలిసి చంపినారు.ఈ కెసులో రెండో భార్య అయినటువంటి రాజవ్వ ఫిర్యాదు మేరకు అప్పటి సిరిసిల్ల రూరల్ సిఐ సర్వర్ కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు పంపించడం జరిగింది.తరువాత సిఐ ఉపేందర్ కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ దేవేందర్, రాజేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితులైన %ూ%1- దరంసోత్ సరోజ, %ూ%2- బానోతు శ్రీనివాసు, %ూ%3- తేజావత్ లక్ష్మి అను ముగ్గురికి జీవిత ఖైదీతో పాటు ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సర్వర్, ఉపేందర్, ప్రస్తుత సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు , కోర్టు కానిస్టేబుల్ దేవేందర్, రాజేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.




## కంటోన్మెంట్ బోర్డు సమావేశం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 20 హైదరాబాద్ సికింద్రాబాద్ లోని కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోర్డు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందని ఆయన అన్నారు. నాళాలు సిసి రోడ్లు విద్యుత్ లైన్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని ఆయన అన్నారు. కంటోన్మెంట్ పరిధిలో ప్రజలు ఏ సమస్య తమ దృష్టికి తీసుకువచ్చిన సత్వరమే పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు బోర్డు ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకున్న బ్రిగేడియర్ రాజీవ్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే శ్రీ గణేష్ వెంట స్థానిక నేతలు సమీక్ష సమావేశంలో ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# యోగాతో సర్వ రోగాలు మాయం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 20 హైదరాబాద్ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో 24 గంటల యోగ కౌంట్ డౌన్ మొదలైంది. శుక్రవారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి శ్రీనివాస వర్మ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సినీ నటులు కుష్బూ మీనాక్షి చౌదరి సాయిధరమ్ తేజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది సర్వరోగ నివారిణి అని యోగా వల్ల సకల సమస్యలు తీరిపోతాయని మనసు ప్రశాంతంగా ఉంటుందని ఆయన అన్నారు యోగ వల్ల ప్రతి ఒక్కరు కోపతాపాలకు లోను కాకుండా శాంతియుత మార్గంలో పయనిస్తారని అందువల్ల ప్రతి ఒక్కరు యోగా చేయాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నగర ప్రజలు నటులు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి







మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్లో పనిచేస్తున్న 259 కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు చెల్లించక పోవటాన్ని నిరసిస్తూ గత రెండు రోజుల నుండి శాంతియుతంగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు వారికి రావలసిన జీతాలు ఇవ్వకుండా అధికారులు జిల్లాలో ఉన్న మంత్రులు పట్టించుకోకపోవడం వల్ల రోగులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతుంటే నిమ్మకి నీరెత్తనట్లు వ్యవహవరించటాన్ని టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జే ఉపేందర్ ఆరోపించారు గత మూడో రోజుల సందర్భంగా హాస్పటల్ ఆవరణలో నిరసన ర్యాలీ నిర్వహించి హాస్పటల్ నందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జీ రామయ్య ఉపేందర్ మాట్లాడుతూ ఆకలి ఆకలితో అలమటిస్తూ మూడు నెలల నుండి పనిచేస్తున్న కార్మికుల జీతాల గురించి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని వారన్నారు ఒకవైపు ఇళ్ల కిరాయి కట్టలేక పిల్లలకు స్కూలు ఫీజులు కట్టలేక వచ్చే జీతాలు రాకపోవటం వల్ల కార్మికులు అనివార్యం వాళ్ళని విధులు బహిష్కరించారు తప్ప మరొకటి కాదు మంత్రుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదంటే దీనికి పరిష్కారం ఎవరు చూపెడతారని వారు వాపోయారు, కావున జిల్లా కేంద్రంలో ఉన్న మంత్రి గాని ఆర్థిక మంత్రిగాని రెవెన్యూ మంత్రి ఉండి కూడా నిత్యం ఆసుపత్రిలో కార్మికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడం ఏమిటని వారి ప్రశ్నించారు కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేనియెల్ల జరిగే ఆందోళనకు అధికారులే బాధ్యత వహిస్తారని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమాలు రమణ అంబేద్కర్ విజయమ్మ జగదీష్ సమత అశోకు శ్రీను వెంకటరమణ వెంకటేశ్వర్లు తదితరులు నాయకత్వం వహించారు.




### హైకేర్ హాస్పటల్ ను ప్రారంభించిన

# మంత్రి పొంగులేటి.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలోని విజయవాడ రోడ్ లో కార్పొరేట్ హంగులతో నూతనంగా నిర్మించిన హై కేర్ ఆసుపత్రిని నేడు రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మధిర ప్రాంత ప్రజలకు చిరపరిచితులైన డాక్టర్ జంగా నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ఆఫీసు ఎదురుగా హై కేర్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నారు. మధిర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఆసుపత్రి నిర్వాహకులు హైదరాబాద్, విజయవాడ స్థాయిలో కార్పొరేట్ హంగులతో అధునాతన వైద్య పరికరాలు ల్యాబ్ లతో విజయవాడ రోడ్డులో ఈ హాస్పటల్ ను నిర్మించారు. ఈ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో అధునాతన వైద్యాన్ని అందించేందుకు ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ నవీన్ రెడ్డి తెలిపారు.

## బీఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు గౌస్ నూతన గృహప్రవేశానికి హాజరైన వాకిటి శ్రీధర్, ప్రేమ్ నాథ్ రెడ్డి....



ఖిల్లా ఘనపూర్ మండల్. మన సాక్షి గొంతుక):జూన్ 20గోపాలపేట మండల బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు %ఎ%.గౌస్ నూతన గృహప్రవేశానికి బుద్దారంలోని తన నివాసంలో హాజరైన వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వనపర్తి జిల్లా బీఆర్ఎస్ యువ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ వారి వెంట బిళ్ళకంటి రాజు,యస్.శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ అర్రు శ్రీదేవి విష్ణు,మన్సూర్, మహేష్,వంశీ,రాహుల్,సుబ్బు,ఏషమోని శేఖర్, లచ్చ గౌడ్,నందిమల్ల యాదయ్య, పానుగంటి రాము, కుర్వ లక్ష్మయ్య, బొగ్గు కుర్మయ్య, అమర్నాథ్,మల్లెల రాజు తదితరులు ఉన్నారు..



## పట్టించుకోని మైనింగ్ అధికారులు

### పట్టపగలే మట్టిని తరలిస్తున్న మాఫియా



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 20 (మన సాక్షి గొంతిక) చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు జోగులాంబ గద్వాల జిల్లాజిల్లా కేంద్రంలోని నది అగ్రహారం వెళ్లే రోడ్డులో అలుప్లెక్స్ కంపెనీ వెనుక భాగంలో ఉన్నటువంటి ప్రభుత్వ గుట్టలను మట్టి మాఫియా పట్టపగలే గుట్టలను ఖాళీ చేస్తున్న ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్న వారి పై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు మైనింగ్ అధికారులు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం గుట్టలను ఖాళీ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతు జిల్లా అధికారులు స్పందించాలని పలువురు కోరారు.

# జోరుగా కొనసాగుతున్న ప్రభుత్వ స్థలాల పరంపర..

మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్డొంక మున్సిపాలిటీరోడ్లను దర్జాగా కబ్జా...నాయకుల అండతో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు సర్వేల సర్వేల పేరుతో చోద్యం చూస్తున్న అధికారులు డిప్యూటీ సీఎం ఆదేశించిన కూడా మధిర స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించిన వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నంత ఈజీనే అధికారులకు ఏ పనైనా..దస్తావేజులు ఉండి, సొంత స్థలంలో ఇళ్లు కట్టుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా...?లేవా? అని ఆరా తీసే మున్సిపల్ అధికారులు డొంక, రోడ్లను ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసి ఆపై అక్రమ కట్టడం చేపట్టినా పట్టించుకోవడం లేదు. మధిర విజయవాడ దెందుకూరు బైపాస్ రోడ్డు సమీపంలోని కోటిలు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆపై అక్రమ కట్టడాలు చేపడుతున్న... చేపట్టినా సంబంధిత అధికార యంత్రాంగం చోద్యం చూస్తుండటంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల ఉదాసీనత కారణంగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుల్లా వెలుస్తున్నాయి. మరో పక్క అక్రమార్కులు ప్రభుత్వ భూములను( రోడ్లను) కబ్జా చేస్తున్నారు. మమల్ని ఎవ్వరు ఏమీ చేయలేరనే ధీమాతో ఏకంగా భారీ నిర్మాణాలను అధికారుల నాయకుల అండదండలతోనే ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని మార్కెట్ యాడ్ పోయే మార్గంలో అక్రమార్కులు విలువైన డొంక, రోడ్లను భూమిని కబ్జా చేశారు. గజం స్థలం అక్రమిస్తేనే ఆగ్రహించే రెవెన్యూ అధికారులు, కొన్ని వందల గజాలస్థలం రూ.కోటిలు విలువైన భూమిని కబ్జా రాయుళ్లు ఆన్యాక్రాంతం చేసినా చోద్యం చూస్తుండటంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దస్తావేజులు ఉండి, సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా? లేవా? అని ఆరా తీసే అధికారులు డొంక పోరంబోకు భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం మధిరలో కొందరి అధికారుల నిర్లక్ష్యంతో డొంక రోడ్లను ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సొంత స్థలాలు ఉన్నవారికి స్థలం పక్కన రోడ్డు ఉందంటూ దౌర్జన్యానికి తిరుగుతూ నిర్మాణాలు చేపడుతూ ఉంటే ఆ ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు వత్తాసు పలుకుతూ సొంత స్థలం ఉన్న యజమానులపై దాడులకు పాల్పడుతున్నారు. రోడ్డు పక్కన నిర్వహించే దారిద్ర రేఖకు దిగువనున్న వారికి స్థలాలను ప్రభుత్వం కేటాయించినా కూడా వాటిని అమ్ముకొని మళ్ళీ ఆక్రమించుకున్న స్థలాలను ఇంటి నిర్మాణాలు చేపడుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం వారికి అండదండలతో కొమ్ముకాస్తున్నారు ఇది ఎక్కడ న్యాయము అర్థం అవడం లేదని సదరు స్థలానికి సంబంధించిన వారు ఆపోతున్నారు. సుమారు రూ.కోటి రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా అక్రమార్కులు నిర్మాణం చేపడితే సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు తమ భాద్యతను సక్రమంగా నిర్వహించి ఉంటే కళ్ల ముందే జరుగుతున్న డొంక, రోడ్లను కబ్జాలో అక్రమ నిర్మాణాలను అడ్డుకునేవారని స్థానిక ప్రజలు అంటున్నారు.

# రైతులకు పెట్టుబడి భరోసా



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 20 (మన సాక్షి గొంతుక)రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “రైతు భరోసా” పథకం ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాలోని 1.48 లక్షల మంది రైతులకు రూ.175.49 కోట్లు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా పథకం రైతుకు భరోసా మాత్రమే కాదు, భవిష్యత్తుపై ఆశ కూడా, వానాకాలం పంటల సాగుకు అవసరమైన పెట్టుబడి భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఈ చర్య తీసుకుందని తెలిపారు.ఈరోజు సాయంత్రం వరకు ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన 1,48,182 మంది అర్హులైన రైతులకు రూ.175 కోట్లు 49 లక్షల 7 వేల 306 రూపాయలు పెట్టుబడి సాయం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయబడిందని తెలిపారు. అర్హులైన రైతుల బ్యాంకు, భూ వివరాలను రైతు భరోసా పోర్టల్లో నమోదు చేసి,నిధులను సమర్థవంతంగా జమ చేశామని, మిగిలిన రైతులకు కూడా త్వరలో సాయం జమ చేయబడుతుందని అధికారులు తెలిపారు.రైతు కాళ్లకు బాసటగా నిలవాలి అంటే మాటలు చాలవు చర్యలే మాధ్యమం.రైతు భరోసా దానికి నిదర్శనం.ప్రతి ఎకరాకు,ప్రతి రైతుకు ప్రభుత్వం ఒక మిత్రుడిలా ఉండేందుకు ఈ పథకం ఒక వేదికగా మారుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు జారీ చేయువారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 21 జూన్ 2025



## చదువు ద్వారానే సమాజ అభివృద్ధి ప్రతి ఒక్కరూ చదవాలి సమాజానికి మార్గదర్శకులుగా కావాలి

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 20 (మన సాక్షి గొంతుక)జిల్లాలో చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది వారి పనితీరు అమోఘం,అద్వితీయం పి.ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వితాలాపురం గ్రామం జోగులాంబ గద్వాల మల్దకల్ మండలం వితలాపురం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం,బాల కార్మికులను నిర్మూలించడం మరియు వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు పి.ప్రవీణ్ కుమార్,జిల్లా చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ (%ణజూూ% ) మాట్లాడుతూ.... మన గ్రామంలో ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను రూపుమాపాలని,పిల్లలందరూ శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని,చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని,బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు.బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని,అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతం గా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు.బాలలపై ఏవిధమైన వేధింపులు,అకృత్యాలు,హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద ఉందని అన్నారు.బాల్య వివాహాలు,బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక,మానసిక లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం ప్రకాష్,స్కూల్ ఇన్చార్జి కె.ఏకాంతం,ప్రవీణ్ కుమార్,లక్ష్మారెడ్డి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .




## మధిర మండలం వంగవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాల పంపిణి

మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ఈ నూతన విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం వారు ఒకటి నుండి 5వ తరగతి చదివే పిల్లలకు కూడా ఉచిత నోటు పుస్తకాలను అందించడం జరుగుతుంది.దానిలో భాగంగా మన మధుర మండలం వంగవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి చదివే పిల్లలందరికీ నోటు పుస్తకాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మర్రి కృష్ణయ్య, ఉపాధ్యాయుని/ ఉపాధ్యాయులు జగన్నాధరావు, రుద్రపోగు శ్రీను, స్నేహిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయపడిన వారిని పరామర్శించిన ఎన్.హెచ్.పీ.ఎస్ నాయకులు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 20 (మన సాక్షి గొంతుక)గద్వాల్ అమరవాయి నుండి గద్వాలకు వెళుతున్న సందర్భంలో రేషన్ లారీ నుండి బియ్యం బస్తా పడి మల్ధకల్ మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన సత్యమ్మ మరియు సుస్మిత అనే మహిళలు గాయపడ్డారు. చికిత్స కోసం వారిని గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లవన్న, నల్లకల్ మండల అధ్యక్షుడు విష్ణు, నాయకులు దాసరిపల్లి రాముడు, ఉలిగేపల్లి నాగేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి రూపా దేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ...

మన సాక్షి గొంతుక/మల్యాల
చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య రూపదేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో మల్యాల





ప్రభుత్వ దవఖానలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మ్యాక లక్ష్మణ్, మల్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శగరపు తిరుపతి, తాళ్ల హరినాథ్, దూడం రామాంజనేయులు, దూస వెంకన్న, విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సమస్యలు త్వరగా పరిష్కరించాలి

-రైతులందరికీ రైతు భరోసా సహాయం అందేలా చూడాలి

-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ప్రసాద్ రావుకు వినతిపత్రం అందజేత

సిపిఎం మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రైతులకు రైతు భరోసా సహాయం రైతులందరికీ అందేలా చూడాలని సిపిఎం సిపిఎం నాయకులు శుక్రవారం మంచాల మండల పరిధిలోని బండ లేమూర్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ.. బండాలేమూర్ లో భూసమస్యలతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ సదస్సులో వాటి పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వాటిని త్వరగా పరిష్కరించాలని కోరారు. గ్రామం శివారు గుట్టల్లో ఉన్న పశువుల బెడద వల్ల పొలాల్లో రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 20 ఏళు గా అడవిలో వందలాదిగా పశువులు ఉన్నాయని అవి రైతులు వేసిన పంటలను నష్టం చేస్తున్నాయని అన్నారు. వాటి నుండి పంటలను కాపాడుకోలేక రైతులు తమ పొలాల్లో పంటలు వేయడమే మానేయడం జరిగిందని చెప్పారు. సుమారుగా 20 ఏళ్లుగా పంటలు వేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగుదాయకమైన పొలాల్లో చెట్లు పెరిగిపోయి అడివి ప్రాంతంగా మారిందని దీనివలన రైతు భరోసా సహాయం కూడా అందిండం లేదని అన్నారు. పశువులను పట్టుకొని గోశాలలకు తరలించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా ఆ పశువులన్నిటిని ఈ ప్రాంతం నుండి పట్టుకెళ్లాలని డిమాండ్ చేశారు. పశువులు లేకుండా అయితే రైతులు తమ పొలాల్లో పంటలు సాగు చేసుకుంటారని అన్నారు. రైతులకు రైతు భరోసా సహాయం కూడా అందుతుందని చెప్పారు. పశువుల బెడద నుండి కాపాడి రైతులు పంటలు పండించుకునెలా చూడాలని ,రైతు భరోసా సహాయం అందేలా చూడాలని కోరారు. తదనంతరం ఎమ్మార్వో ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, మాజీ ఎంపీటీసీ వట్టి వెంకటేష్, మల్లం జంగయ్య, బద్దుల మల్లేష్, జర్పుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా... ఆరోగ్యానికి మార్గదర్శకం!

ఎల్బీ స్టేడియంలో వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

వేలాది మంది పాల్గొనగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వం ఎ యువతలో చైతన్యం వెల్లివిరిసింది



హైదరాబాద్, జూన్ 20 (సాక్షి గొంతుక):అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని లాల్‌బహదూర్ స్టేడియంలో గురువారం ఉదయం నిర్వహించిన యోగా కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, అభ్యంతర వ్యవహారాల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, మహిళలు, వృద్ధులు ఇలా అన్ని వర్గాల ప్రజలు వేలాది సంఖ్యలో హాజరై యోగా సాధనలో



పాల్గొన్నారు. స్టేడియం యోగా ముద్రలతో కళకళలాడింది.ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ మాట్లాడుతూ “యోగా అనేది ఆరోగ్యానికి మూలాధారం. యువత తమ జీవితాలలో యోగా ని భాగం చేసుకుంటే ఆరోగ్యంతో పాటు మనోధైర్యం పెరుగుతుంది. యోగా మన సంప్రదాయానికి గుర్తు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దానిని ప్రపంచానికి చాటి చెప్పారు. ప్రతి యువత కూడా యోగాను అనుసరించాలని మా




లక్ష్యం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువత, మహిళలు, బీజేపీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నిర్వాహకుల ప్రకారం.ఈ సందర్భంగా యోగా పట్ల ప్రజల్లో గంభీర అవగాహన పెరిగింది. ఇకపై దినచర్యలో భాగంగా యోగాను ఆచరించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు,” అని తెలిపారు.”ఎల్బీ స్టేడియాన్ని యోగా శిబిరంగా మార్చిన ప్రజల సందడి%ొ% కిషన్ రెడ్డి, మహేందర్, తేజస్వి సూర్య, ఇతరులు యోగా చేసారు.

## “ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాబర్ ఖాన్ పేరుతో కొత్త సంచలనం!”

### శాద్ నగర్ లో రాజకీయ భద్రతా భంగానికి నిదర్శనం అంటూ వర్గీయ నేతల ఆందోళన



శాద్‌నగర్, జూన్ 20(మన సాక్షి గొంతుక)“ఏ క్యా హై బాబర్ భాయ్%ొ% ఆప్కా ఫోన్ భీ ట్యాపింగ్ కియా?”ఇదే ఇప్పుడు శాద్‌నగర్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అలీఖాన్ బాబర్ తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు బయటపెట్టిన విషయం సంచలనానికి దారి తీస్తోంది.బాబర్ నిన్న నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి తనకు ఫోన్ వచ్చిందని, ఈ కాల్ నేపథ్యంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిన అనుమానం ఖరారవుతోందని తెలిపారు. అంతేకాదు, ఈ విషయాన్ని అప్పటి స్థానిక ఏసీపీ రంగస్వామికి తనంతట తానే తెలియజేసినట్లు వెల్లడించారు. అయితే అనంతరం ఆ ఏసీపీ బదిలీ కాగా, తాను కూడా ఆ విషయాన్ని వదిలేయాల్సి వచ్చిందని చెప్పారు.ఈ వాస్తవాన్ని బాబర్ స్వయంగా ధృవీకరించడంతో, ఎన్నికల సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి రాజకీయం ముసుగులో తెరపైకి వచ్చింది. ఇప్పటికే బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసు బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బాబర్ ఖాన్ పేరుతో మరో కీలక నాయకుడి వ్యక్తిగత సమాచార భద్రత ప్రశ్నార్థకం కావడం, ప్రజల్లో కలకలం రేపుతోంది.ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అత్యంత సన్నిహితుడిగా బాబర్ పేరు వినిపిస్తుండటంతో, రాజకీయ ప్రత్యర్థుల దృష్టి బాబర్ ఫోన్‌పై పడిందా అన్న అనుమానాలు జమవుతున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయాల్లో రాజకీయ వర్గాలపై ఈ తరహా నిఘా చర్యలు జరిగాయన్న సమాచారం విశ్లేషణకు దారి తీస్తోంది.బాబర్ అయితే తన వంతు బాధ్యతగా అప్పటి పోలీసు అధికారికి ఈ విషయం తెలియజేశానని చెబుతున్నా, పూర్తి స్థాయిలో స్పందించి దాన్ని బయటపెట్టకుండా ఉండటం వల్ల వాస్తవాలు మసకబారినట్టు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇటీవలి కాలంలో బాబర్ సన్నిహితులు జూబ్లీహిల్స్ పోలీసులను సంప్రదించాలని సూచిస్తున్నట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ బాధ్యత ఎవరి మీద పడుతుంది? ఇది వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించే చర్య కాదా? అనేక ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి.

## ప్రాథమిక పాఠశాల సమస్యలపై స్పందించిన బీసీ నేత విజయ్ కుమార్



మన సాక్షి గొంతుక/షాద్ నగర్చెక్క గూడ గ్రామంలో,- కొందుర్గ మండలం, రంగారెడ్డి జిల్లా ఎప్రాథమిక విద్యలో ఎదురవుతున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి, కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ స్పందించారు. చెక్కలోని గూడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తాగునీరు, టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు లేని సమస్యలను స్వయంగా పరిశీలించారు.పాఠశాలకు వచ్చిన వెంటనే అక్కడి పరిస్థితులను చూసి ఆయన



తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులు శుభ్రతలేని వాతావరణంలో చదువు చెప్పుకోవడం బాధాకరమని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎప్పుడైనా, ఎక్కడైనా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాను. పాఠశాలల సమస్యలను వ్యక్తిగతంగా చూసుకుంటా. విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడమే మా లక్ష్యం,అని తెలిపారు.స్థానిక గ్రామస్తులు విజయ్ కుమార్ తక్షణ స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ పిల్లల పాఠశాల అభివృద్ధిలో భాగమవ్వాలని అభ్యర్థించారు.

## నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆశాజ్యోతి

– కార్పొరేట్ వైద్యంలో అండగా నిలుస్తోంది : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, జూన్ 21 (మన సాక్షిగొంతుక):నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. శుక్రవారం షాద్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నందిగామ మండలానికి చెందిన జిల్లేల రాం రెడ్డి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1,60,000 చెక్కును ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ వైస్ చైర్మన్ సాదిక్, నాయకులు రవి కుమార్ గుప్తా, శ్రీధర్ రెడ్డి, సీతారాం, శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు రాం రెడ్డి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమ కుటుంబానికి వచ్చిన ఆర్థిక ఉపశమనాన్ని భావోద్వేగంతో వివరించారు. ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందన్న నమ్మకం మరింత బలపడుతోందన్నారు.

# అట్టా హసంగా ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక.

**అంగరంగ వైభవంగా జానపద గేయాల మధ్యన.. సన్మానాలు,సత్కారాలు.**
**అతిథులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ.**
**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేయా ల్సిన బాధ్యత ఉందన్న ఎంపీడీవో సిలార్ సాహెబ్.**
**జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని కొనియాడిన ఎస్సై కూచిపూడి జగదీష్.**





తిరుమలాయపాలెం. మన సాక్షీ గొంతుక గొంతుక న్యూస్.రాజకీయాలకి అతీతంగా. తిరుమలాయపాలెం మండలం. నూతన ప్రెస్ కమిటి సభ్యులు. పనిచేసి.జిల్లాలోనే మంచి పేరు తెచ్చే విధంగా ప్రెస్‌క్లబ్ కమిటీ పని చేయాలనీ.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ అవినీతిని కళ్ళకు కట్టినట్లుగా నిరూపిస్తూ జర్నలిజంలో తమకంటూ ప్రత్యేక పాత్ర నిరూపించుకున్న జర్నలిస్టులు ఒక ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకువడం సంతోషకరం అని. ఎంపీడీవో శిలర్ సాహెబ్, ఎస్సై కూచిపూడి జగదీష్, అన్నారు,తిరుమలాయపాలెం మండలం కేశవపురం క్రాస్ రోడ్ లోని అనుష గార్డెన్స్ లో ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ పరిచయ వేదిక మండల ప్రెస్ క్లబ్ ప్రధాన అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ. ఈ సమావేశానికి,ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను సాధారంగా వేదికపై ఆహ్వానించారు.. విశిష్ట అతిధుల మధ్య జరిగిన ఈ కార్యక్రమనికి.మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్,ఎస్సై కూచిపూడి జగదీష్, వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా.మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి ప్రసంగిస్తూ..జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పని చేయడమే కాకుండా, జర్నలిస్టులందరు ఒక సమూహంగా ఏర్పడటం ఎంతో సంతోషదాయకమన్నారు.అనంతరం ఆయన నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టు లు పనిచేయా ల్సిన బాధ్యత ఉందన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్న లిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఆయన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ..జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని ఆయన కొనియాడారు. అనంతరం వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ..ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు. ఈ ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక మండలంలోని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విశిష్ట అతిధులు, జానపద గేయాల మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సమావేశంలో,ఏపీవో సూర్యనారాయణ. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్. మాజీ ఎంపీపీ బోడ మంజులాల్ నాయక్. కొప్పుల అశోక్. బి.ఆర్.ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి. సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను సిపిఐ ఎంఎల్ మసులైన్ ప్రజాపంతా డివిజన్ నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ యండి సయ్యద్ ఇమామ్, మార్కెట్ కమిటీ సభ్యులు, జడలు నాగేశ్వరరావు, పాలే యోజన ఆత్మ కమిటీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం మాజీ. అధ్యక్షులు మాజీ సర్పంచుల. ఆలస్యం నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి కాటన్ మిల్ మేనేజర్ కృష్ణమూర్తి, బిఆర్ఎస్ మండల నాయకులు. బానోతు రవి, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్



(మన సాక్షి గొంతుక)జూన్ 20 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.హబ్సిగూడ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.రాగిడి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారుప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, చారి, లక్ష్మీనారాయణ, యాదగిరి, కాలేరు జే నవీన్, రాజమోహన్ రెడ్డి, సంజయ్ జైన్,వీరేందర్, వంజరి సంతోష్, మహిళా నాయకురాలు,మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

### తొలి సారీ నకిలీ విత్తనాలు, పురుగు మందులు

## విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్.

మన సాక్షి గొంతుక జూన్ 20 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో తొలి సారి నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన వరంగల్ మట్టేవాడ ఇరుకుళ్ళ వేద ప్రకాష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి.. కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7 వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరో మరో మారు నెల 26వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై మరో కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు సీపీ వెల్లడించారు.రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పరుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని.. అలాగే ఎవరైనా విక్రయిస్తే7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మోదుగు బాలకృష్ణ నియామకం



మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం ఆర్. కృష్ణయ్య యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా మోదుగు బాలకృష్ణ నియామకం అయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య, యాదవ్ యాదవ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నోకాలమ్మ నుండి ఆయన నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఇప్పటివరకు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన బాలకృష్ణ అంకితభావం, సమర్ధతను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని తెలిపారు. మరోసారి నా సేవలను గుర్తించి పదవి అందించిన ఆర్ కృష్ణయ్య, నోకాలమ్మ, ఇతర పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.


## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ

మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్

మండలంలోని జానకిపురం,పెద్దబీరవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిలు కన్నెపోర శీను,తలపుల రాము లకు మండల పంచాయతీ అధికారి వివిఎస్ శాస్త్రి శుక్రవారం మెమో లు జారీ చేశారు,గ్రామ పంచాయతీ ట్యాంకరును ప్రైవేటు పనులకు ఉపయోగించినట్లు పలు వార్త దినపత్రికల్లో ప్రచురిత్తం అవడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం,తన విధులను నిర్వహించుటలో విఫలం కావడంతో పంచాయతీ కార్యదర్శి శ్రీను రాములకు మెమో లు జారీ చేశారు గ్రామ పంచాయతీ విధుల నిర్వహణలో విఫలం కావడంతోపాటు పంచాయతీ టాంకర్లను ప్రైవేటు వ్యక్తులకు ప్రైవేటు పనులకు పంపిస్తూ వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం పంచాయతీ అవసరాలకు ఉపయోగించకుండా ప్రైవేటు కాంట్రాక్టర్ల సిసి రోడ్ల పనులకు ట్యాంకర్ ను ఉపయోగించినట్లు ఉన్నతాధికారులు మండల అధికారుల దృష్టికి రావడంతో వారికి మెమొలు జారీ చేసినట్లు ఎంపీఓ తెలిపారు. నిర్దేశించిన సమయంలో సంజాయిషి తెలపకుండా జాప్యం జరిగిన యేడల కార్యాలయం నందు గల నివేదికల ప్రకారం జిల్లా పంచాయతీ అధికారికి తదుపరి చర్యల నిమిత్తం పంపించనున్నట్లు తెలిపారు.


## మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్

### రైతన్నలకు కాంగ్రెస్ పెట్టుబడి భరోసా!



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్న పేట మండలం వర్షాకాలం పంటల సాగు ముందు రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కావడం కాంగ్రెస్ ప్రభుత్వ కృషికి నిదర్శనమని బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి తెలిపారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మాట్లాడుతూ ఈ రైతు భరోసా నిధులు పంట విత్తనాలు, ఎరువులు, పనిముట్లు సిద్ధం చేసుకునే దశలో ఉన్న రైతులకు పెను ఊరటనిచ్చాయని వ్యాఖ్యానించారు.“మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ అన్నారు. రైతన్నలకు అవసరమైన సమయానికి పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం మీద రైతుల్లో నమ్మకం బలపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది” అని అన్నారు.రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి బాటపెడుతుందని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకొకటిగా నెరవేరుతున్నాయని తెలిపారు. ఈ ఆర్థిక సాయంతో పంటల సాగు వేగంగా ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికీ రైతు భరోసా కింద నాలుగు ఐదు ఎకరాల రైతులకు రైతు భరోసా నిధులు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో రైతులకు ,పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం లో నేరుగా అందుతాయని తెలియజేశారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి యాభైవేల విరాళం



స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూన్ 20, (మనసాక్షి గొంతుక) :చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీకి శుక్రవారం మల్కాపూర్ వాస్తవ్యులు దేవస్థాన ధర్మకర్త పుల్యాల నారాయణ రెడ్డి సుశీల దంపతులు రూ 50,000/- లు విరాళం అందజేశారు. ఈసందర్భంగా దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ వారు అందజేసిన విరాళం దేవస్థాన పరిధిలోని అంగడి ఆవరణలో భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకై వినియోగించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, ధర్మకర్త మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, గణగోని రమేశ్ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.